# కొత్త మలుపు

కంచుమర్తి వెంకటేశ్వరరావు

**ఈ ఒక్క రోజు. తను ఎంత పని చేసినా ఎవరితో నైనా నవ్వుతూ మాట్లాడాలన్నా, తన క్రింద వాళ్ళను మందలించాలన్నా, వారి గౌరవం పొందాలన్నా ఈ ఒక్క రోజే... రేపటి మలుపు తనలో ఎటువంటి అనుభూతి కలిగిస్తుందనేదే ఆలోచన.**

ఒక క్రమ బద్ధమైన జీవితంకు అలవాటుపడిన ఈ శరీరం క్రొత్త అలవాట్లకు ఎడ్జెస్టవడానికి ఎన్ని రోజులకు సహకరిస్తుందో?

రేపటి మలుపును ముందుగానే తెలుసుకున్న తన కొలీగ్స్ పాత, క్రొత్త తేడా లేకుండా తమ అభిమానాన్ని, గౌరవాన్ని చూపిస్తున్నారు అందరిలోనూ కొంత దిగులు కనిపించక పోలేదు అయితే తన చిరునవ్వుకు సమాధానంగా వాళ్ళూ నవ్వుతున్నారు

ఇరవయ్యేళ్ళ వయసులోనే తను ఉద్యోగంలో చేరాడు ఆదే సంవత్సరం తన జీవితంలోకి అందంగా అడుగు పెట్టింది సుమిత్ర ఆమె అడుగు పెట్టిన వేళా విశేషమేమోగాని ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ వచ్చాడు తను ప్రతి మెట్టు ఎక్కడంలో సుమిత్ర ప్రోత్సాహం ఉంది తను ఎప్పుడైనా సమస్యలతో సతమతమవుతుంటే చక్కని పరిష్కారాలు చెప్పేది అలాగని ఆమె ఎక్కువగా చదవ లేదు పల్లెటూరులో ఐదో తరగతి మాత్రమే చదివింది కానీ లోకాన్ని చదవటంలో ఫస్టుక్లాస్ అందుకే తల్లిగా ఇద్దరు కొడుకులను, ఇద్దరమ్మాయిలను ఉత్తములుగా తీర్చిదిద్ద గలిగింది

ఒక అబ్బాయికి ఉద్యోగం వచ్చింది పెద్దమ్మాయి పెళ్ళయింది ఇక రెండు బాధ్యతలు చిన్న వాళ్ళ ఉద్యోగం, పెళ్ళిళ్ళు చేయాలి రెండోవాడు ఎమ్మెస్సీ పాసయి సంవత్సర మైంది అమ్మాయి పెళ్ళీ కెదిగింది వచ్చే సంవత్సరం ఎలాగైనా పెళ్ళి చేసెయ్యాలి

ఇన్ని సంవత్సరాల సర్వీసులో తను నీతిగా బ్రతికేడు అవకాశమున్నా అవినీతి చాయలకు వెళ్ళలేదు భగవంతుడు తనకు, తన పిల్లలకు సరిపడినంత ఇచ్చాడని తృప్తి పడుతుంటాడు

ఇంతవరకు ఏ బాధలూ లేకుండా గుట్టుగా నెట్టుకొస్తున్నాడు రేపటి నుండి ఎలా?

"నమస్కారం గురువుగారూ! ఐదయి పోయింది ఇక కుర్చీలోంచి లేవరా?

ఆలోచనలోంచి తేరుకున్నాడు మాధవరావు

"రేపటి నుండి మీరెలాగూ కూర్చో నివ్వరు కదా! అందుకే గడిచిన రోజులను నెమరు వేసుకుంటున్నాను."

మాధవరావు బయటకు వచ్చాడు

మాధవరావు ఇంటికి వచ్చేసరికి పెద్దమ్మాయి, అల్లుడు, పెద్దబ్బాయి వచ్చి ఉన్నారు వీళ్ళంతా ఎందు కొచ్చినట్లు? తను రిటైరవుతున్నట్లు వీళ్ళకు ముందే తెలుసో అయినా తను ఎప్పుడూ ఆ ప్రస్తావనే తీసుకు రాలేదు రేపటివరకు చెప్పకూడదనే మాధవరావు ఆలోచన

ఆ రాత్రి భోజనాలయింతర్వాత అందరూ వరండాలో కూర్చున్నారు అందరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు

మాధవరావు గదిలోకి వెళ్ళి చిన్న డైరీ పట్టుకుని వచ్చాడు

"ఏమిటి విశేషం మూర్తీ అందరూ కట్టకట్టుకుని వచ్చారు'

ముందు పెద్దబ్బాయిని అడిగాడు

"ఏంలేదు నాన్నగారూ! ఓ నాల్రోజులు అందరం కలిసి మీ దగ్గర సరదాగా గడుపుదామని వచ్చాం

అదే మాట అంది పెద్ద కూతురు ప్రమీల

రేపటి సంఘటనకు ఉపోద్ఘాతంగా చిన్న వివరణ ఇవ్వదలచు కున్నాడు మాధవరావు

"మూర్తీ పెద్దవాడివి కాబట్టి, నా తర్వాత ఈ కుటుంబ బాధ్యతలను చూడవలసిన వాడివి కనుక కొంత వివరంగా చెప్పదలచు కున్నాను ఇరవయ్యేళ్ళ వయసులో ఉద్యోగస్తుడిగా చేరి ఇంతవరకు నా విధులను అటు బయట, ఇటు ఇంట్లో సక్రమంగా నిర్వహించ గలిగేనని నా వరకు 'నేను తృప్తి పడుతున్నాను ఒకవేళ మీలో ఎవరైనా అసంతృప్తి



ఫీలయితే చెప్పండి.

నా శక్తి కొలది మిమ్మల్ని చదివించాను. నువ్వు ఉద్యోగస్తుడి వయ్యావు. ప్రమిల పెళ్ళి చేసాను ఇక రెండు బాధ్యతలు రాజా ఉద్యోగం.... కీర్తి పెళ్ళి. . ప్రమిల పెళ్ళికి కొంత పి ఎఫ్ లోను తీసుకున్నాను. మిగిలిన ఆ డబ్బుతో కీర్తి పెళ్ళి, రాజా ఉద్యోగం. . బ్యాంకులో కొంత డబ్బుంది ఉద్యోగస్తుడిగా పొలాలు కొనకపోయినా నలుగురికి సమానంగా నా బాధ్యతలను నిర్వహించాను. బ్యాంకు డబ్బు, పి ఎఫ్ ఎమౌంటు, ఎల్ ఐ. సి పాలసీ డబ్బు రేపు సాయంత్రంలోగా మీకు ఇస్తాను నలుగురూ నన్ను తృప్తి పరుస్తారని ఆశిస్తున్నాను "

అని ఆగేడు మాధవరావు

ఈ అప్పగింతలు ఎందుకో ఎవరికీ అర్థం కాలేదు .. ఒక్క మూర్తికి తప్ప.

# క్రొత్త మలుపు

అందరూ విచారంగా ఉండటం కనిపెట్టిన మూర్తి టాపిక్ మార్చి, "నాన్నగారూ... పదయింది మీరు పడుకోండి... అమ్మా! నాన్నగారికి పాలు కలిపి ఇవ్వు" అన్నాడు.

సుమిత్ర అక్కడ నుండి లేచింది.


పాలు త్రాగిన తర్వాత బెడ్ రూంలోకి వెళ్ళారు మాధవరావు

"రేపు తను రిటైరవుతా"నని చెప్పితే ఇంట్లో ఎటువంటి విషాదఛాయలు అలుముకుంటాయో. . అదే ఆలోచన

ఆ రాత్రి సరిగ్గా నిద్ర పట్టలేదు మాధవరావుకు

* * * * * * *

## ప్రచారం కోసం అనిల్ పాట్లు



చిత్ర సీమలో నటీనటులు తమకు పేరు ప్రతిష్టలు రావాలని పబ్లిసిటీ కోసం లక్షలు లక్షలు ఖర్చు పెడుతుంటారు. అనిల్ కపూర్, అతని సోదరుడు బోనీలు ఆ కోవలోకే వస్తారట. పత్రికల్లో ప్రచారం నిమిత్తం వీరిద్దరూ ప్రతినెలా 5 లక్షల రూపాయలు తమ బడ్జెట్ లో కేటాయిస్తారు. ఈ మొత్తాన్ని పార్టీలకు, వచ్చిన వారికి బహుమతులు పంచేందుకు వినియోగిస్తుంటారు. అప్పుడప్పుడు నగదు రూపేణా కూడా ముట్ట చెప్తుంటారట. ఒక సినిమా పక్షపత్రికకు, బొంబాయి, ఢిల్లీల నుంచి సాయంత్రం పూట వెలువడే సినిమా పత్రికల్లో యింటర్వ్యూలు వ్రాసే ఫ్రీలాన్స్ జర్నలిస్టుకు భారీ మొత్తంలో డబ్బు ముడుతుంటుందట.

స్వతహాగా పేరు ప్రతిష్టలు రావాలి గాని డబ్బిచ్చి ప్రచారం చేసుకునే జబ్బేమిటో మరి?!

సుమిత్ర కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి

"సుమిత్రా.. నీకేం ఇవ్వాలో చెప్పలేదు కదా! పెళ్ళయిన మూడు నెలలకు ఈ ఇంట్లో అడుగు పెట్టినప్పటి నుండి ఇంతవరకు నాకు తోడుగ బాధ్యతలను, బరువులను, అన్నీ నువ్వే చూసుకుంటూ వచ్చావు నీకు ఏమిచ్చినా నాకు తృప్తి ఉండదు. ఈ ఇల్లు నీ పేరున రాసాను, నా అంతిమ క్షణాల వరకు నీకు తోడుగ ఉంటాను మనకు నలుగురు పిల్లలున్నారు. ఒక వేళ నేను పోయినా .. '

ఆ మాట పూర్తి చేయలేదు మాధవరావు కాదు. పూర్తి చేయనీయ లేదు సుమిత్ర . తన చేయి అతని నోటికి అడ్డం పెట్టింది ఆ మాట అనవద్దని బేలగా చూసింది కన్నీళ్ళతో

ఆఫీసులో ఘనంగా వీడ్కోలిచ్చారు మాధవరావుకు అతని నీతి నిజాయితిని, పట్టుదలను, మంచితనాన్ని పొగిడేరు.

మేనేజరు తన కారులో మాధవరావును ఇంటి దగ్గర డ్రాప్ చేసాడు కారులో మరో ముగ్గురు కొలీగ్స్ ఉన్నారు కారు దిగిన మాధవరావు ఆశ్చర్యపోయాడు మేనేజరు మాధవరావును చూసాడు

అందరిలోనూ ఆశ్చర్యం

ఇల్లు రంగు రంగు దీపతోరణాలతో అలంకరించబడి ఉంది వెల్కమ్ బోర్డు మిల మిల మెరుస్తుంది

కారు దగ్గరకు వచ్చాడు మూర్తి ఆ వెనుక రాజా, ప్రమిల, రాణి, నలుగురూ నాన్నగారి చేతిని పట్టుకుని నడిపించారు. అతనికంతా అయోమయంగా ఉంది.. కలగా ఉంది. మేనేజరు, కొలీగ్స్ కు వింతగా ఉంది. అప్రయత్నంగా వాళ్ళు కదిలేరు

వరండాలో అల్లుడు మాధవరావు మెడలో దండ వేసి గదిలోకి తీసుకెళ్ళాడు.

సుమిత్ర చిరునవ్వుతో అతన్ని అందంగా అలంకరించిఉన్న కుర్చీలో కూర్చోబెట్టింది.

"ఏమిటిదంతా!"

అని అడిగాడు మాధవరావు ఏం మాట్లాడాలో తోచక

"నాన్నగారూ! మమ్మల్ని తీర్చిదిద్దడంలో మీరు అహర్నిశలూ కృషి చేసారు మీ బాధ్యతలను మీరు ఎంత సక్రమంగా నిర్వర్తించారో అందరికీ తెలుసు. మీ బాధ్యతలను పిల్లలుగా మేము స్వీకరించ దలిచాం. మీ కృషికి ఇది మా అభినందన సన్మానం ఈ రోజు కోసం మేము నిరీక్షిస్తున్నాం ఇంతవరకూ మేము మీ పిల్లలం.. ఈ రోజు నుండి మీరు మా పిల్లలు మీ ఇద్దరినీ కంటికి రెప్పలా చూసుకుంటామని మేం నలుగురం భగవంతుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నాం" అని మూర్తి మాధవరావు పాదాలకు నమస్కరించాడు

"నాన్నగారూ! ఇన్ని సంవత్సరాలూ అలసట చెందక మమ్మల్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చారు మీరిచ్చిన ఈ ఆస్తి చాలు. మాకు వేరే ఆస్తి అవసరం లేదు నేను ఎలాగైనా ఈ సంవత్సరం ఉద్యోగం సంపాదిస్తాను అన్నయ్యా, నేను చెల్లెలు పెళ్ళి ఘనంగా జరిపిస్తాం అదీ మీ చేతుల మీదుగా రాత్రి మీరు అప్పగించిన డబ్బు మీకే చెందాలి అది మీ కష్టార్జితం. దాన్ని మీకు ఇష్టమైన రీతిలో ఖర్చు పెట్టండి ఏదిక్కులేని వృద్ధులు మన సంఘంలో చాలా మంది ఉన్నారు . వారి సంక్షేమానికి వినియోగించండి " అన్నాడు రాజా

"నాన్నగారూ! ఈ రోజు నుండి మీరు మరో క్రొత్త జీవితంలోకి అడుగు పెడుతున్నారు ఈ జీవితంలో అమ్మ, మీరు చిన్న పిల్లల్లా నవ్వుతూ గడపాలి అదే మా కోరిక' అంది ప్రమిల

"నాన్నగారూ! మీ టైంటేబిలు నేను తయారు చేసాను

అని కీర్తి నాన్నగారి దినచర్యలు చెప్పింది

మాధవరావు కళ్ళల్లో ఆనందభాష్పాలు

కొలీగ్స్ పిల్లల ప్రేమాభిమానాలకు, మాధవరావు అదృష్టానికి సంబరపడి అందరినీ మనస్ఫూర్తిగా అభినందించారు

రిటైరయిన ప్రతీ తండ్రికి ఇటువంటి సత్కారం జరిగినప్పుడే అతని నిరంతర కృషికి చక్కని విశ్రాంతి దొరుకుతుంది

మేనేజరు, కొలీగ్స్ మూర్తి బలవంతంమీద డైనింగ్ టేబిలు ముందు కూర్చున్నారు మాధవరావు, సుమిత్రలతో

O